# Sri Kalahastiswara Satakam Lyrics in Telugu PDF

శ్రీవిద్యుత్కలితా జవఞ్జవమహా-జీమూతపాపామ్బుధా-
రావేగమ్బున మన్మనోబ్జసముదీ-ర్ణత్వమ్బుం గోల్పోయితిన్ ।
దేవా! మీ కరుణాశరత్సమయమిం-తేం జాలుం జిద్భావనా-
సేవం దామరతమ్పరై మనియెదన్- శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 1 ॥

వాణీవల్లభదుర్లభమ్బగు భవద్ద్వారమ్బున న్నిల్చి ని
ర్వాణశ్రీం జెఱపట్టం జూచిన విచారద్రోహమో నిత్య క
ల్యాణక్రీడలం బాసి దుర్దశలపా లై రాజలోకాధమ
శ్రేణీద్వారము దూఱజేసి తిపుడో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 2 ॥

అన్తా మిధ్య తలఞ్చి చూచిన నరుం డట్లౌ టెఱిఙ్గిన్ సదా
కాన్త ల్పుత్రులు నర్థమున్ తనువు ని క్కమ్బఞ్చు మోహార్ణవ
చిభ్రాన్తిం జేన్ది జరిఞ్చు గాని పరమార్థమ్బైన నీయన్దుం దాం
జిన్తాకన్తయు జిన్త నిల్పణ్డుగదా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 3 ॥

నీ నా సన్దోడమ్బాటుమాట వినుమా నీచేత జీతమ్బు నేం
గానిం బట్టక సన్తతమ్బు మది వేడ్కం గొల్తు నన్తస్సప
త్నానీకమ్బున కొప్పగిమ్పకుము నన్నాపాటియే చాలుం దే
జీనోల్లం గరి నోల్ల నోల్ల సిరులన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 4 ॥

భవకేలీమదిరామదమ్బున మహా పాపాత్ముడై వీడు న
న్ను వివేకిమ్పం డటఞ్చు నేను నరకార్ణోరాశిపాలైనం బ
ట్టవు; బాలుణ్డోకచోట నాటతమితోడ న్నూతం గూలఙ్గం దం
డ్రి విచారిమ్పక యుణ్డునా కటకటా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 5 ॥

స్వామిద్రోహముం జేసి యేనోకని గోల్వమ్బోతినో కాక నే
నీమాట న్వినవోల్లకుణ్డితినో నిన్నే దిక్కుగాం జూడనో

యేమీ ఇట్టివృధాపరాధినగు నన్నీ దుఃఖవారాశివీ
చీ మధ్యమ్మున ముఞ్చి యుమ్పదగునా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 6 ॥

దివిజక్ష్మా రుహ ధేను రత్న ఘనభూతి ప్రస్ఫురద్రత్నసా
నువు నీ విల్లు నిధీశ్వరుణ్డు సఖుం డర్ణోరాశికన్యావిభుం
డువిశేషార్చకుం డిఙ్క నీకేన ఘనుణ్డుం గల్గునే నీవు చూ
చి విచారిమ్పవు లేమి నేవ్వణ్డుడుపున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 7 ॥

నీతో యుద్ధము చేయ నోమ్పం గవితా నిర్మాణశక్తి న్నినుం
బ్రీతుఞ్జేయగలేను నీకోఱకు దణ్డ్రిఞ్జమ్పగాఞ్జాల నా
చేతన్ రోకట నిన్నుమోత్తవేఱతుఞ్జోకాకు నాభక్తి యే
రీతిన్నాకిఙ్క నిన్ను జూడగలుగన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 8 ॥

ఆలుమ్బిడ్డలు దల్లిదణ్డ్రులు ధనమ్బుఇచ్చ న్మహాబన్ధనం
బేలా నామేడ గట్టినాడవిక నిన్నేవేలం జిన్తిన్తు ని
ర్మాలమ్బైన మనమ్బులో నేగడు దుర్మోహాబ్ధిలోం గ్రుఙ్కి యీ
శీలామాలపు జిన్త నేట్లుడిపేదో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 9 ॥

నిప్పై పాతకతూలశైల మడచున్ నీనామమున్ మానవుల్
తప్పన్ దవ్వుల విన్న నన్తక భుజాదర్పోద్ధతక్లేశముల్
తప్పున్దారును ముక్తు లౌదు రవి శాస్త్రమ్బుల్మహాపణ్డితుల్
చేప్పఙ్గా దమకిఙ్క శఙ్క వలేనా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 10 ॥

వీడేమ్బబ్బిన యప్పుడుం దమ నుతుల్ విన్నప్పుడుమ్బోట్టలోం
గూడున్నప్పుడు శ్రీవిలాసములు పైకోన్నప్పుడుం గాయకుల్
పాడఙ్గ వినునప్పుడున్ జేలఙ్గు దమ్బప్రాయవిశ్రాణన
క్రీడాసక్తుల నేమి చేప్పవలేనో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 11 ॥

నిను సేవిమ్పగ నాపదల్ వోడమనీ నిత్యోత్సవం బబ్బనీ

జనమాత్రుణ్డననీ మహాత్ము డననీ సంసారమోహమ్బు పై
కోననీ జ్ఞానము గల్గనీ గ్రహగనుల్ గున్దిమ్పనీ మేలువ
చ్చిన రానీ యవి నాకు భూషణములో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 12 ॥

ఏ వేదమ్బు బఠిఞ్చే లూత భుజఙ్గం బేశాస్త్రముల్సూచే దా
నే విద్యాభ్యసనమ్బొనర్చేం గరి చేఞ్చేమన్త్ర మూహిఞ్చే బో
ధావిర్భావనిదానముల్ చదువులయ్యా! కావు! మీపాదసం
సేవాసక్తియే కాక జన్తుతతికిన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 13 ॥

కాయల్ గాచే వధూనఖాగ్రములచే గాయమ్బు వక్షోజముల్
రాయన్ రాపడే ఱోమ్ము మన్మధ విహారక్లేశవిభ్రాన్తిచే
బ్రాయం బాయేను బట్టగట్టే దలచేప్పన్ రోత సంసారమేం
జేయఞ్జాల విరక్తుం జేయఙ్గదవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 14 ॥

నిన్నేరూపముగా భజిన్తు మదిలో నీరూపు మోకాలో స్త్రీ
చన్నో కుఞ్చము మేకపేణ్టికయో యీ సన్దేహముల్మాన్పి నా
కన్నార న్భవదీయమూర్తి సగుణా కారమ్బుగా జూపవే
చిన్నీరేజవిహారమత్తమధుపా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 15 ॥

నిను నావాఙ్కిలి గావుమణ్టినో మరున్నీలాకాభ్రాన్తిం గుం
టేన పోమ్మణ్టినో యేఙ్గిలిచ్చి తిను తిణ్టేఙ్గాని కాదణ్టినో
నిను నేమ్మిన్దగ విశ్వసిఞ్చుసుజనానీకమ్బు రక్షిమ్పఞ్జే
సిన నావిన్నపమేల గైకోనవయా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 16 ॥

ఊాలన్ ఉువ్వగం జేతులాడవు కుమారా! రమ్ము రమ్ముఞ్చనేం
జాలన్ జమ్పుఙ్గ నేత్రము న్దివియఙ్గాశక్తుణ్డనేం గాను నా
శీలం బేమని చేప్పనున్నదిఙ్క నీ చిత్తమ్బు నా భాగ్యమో
శ్రీలక్ష్మీపతిసేవితాఙ్ఘ్రియుగలా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 17 ॥

రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయమ్బు వారిచ్చునం
భోజాక్షీచతురన్తయానతురగీ భూషాదు లాత్మవ్యథా
బీజమ్బుల్ తదపేక్ష చాలు మరితృప్తిం బొన్దితిన్ జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 18 ॥

నీరూపమ్బు దలమ్పుఞ్గాం దుదమొదల్ నేగాన నీవైనచో
రారా రమ్మని యఞ్చుం జెప్పవు పృథారమ్భమ్బు లిఙ్కేటికిన్!
నీర న్ముమ్పుము పాల ముమ్పు మిఙ్క నిన్నే నమ్మినాణ్డం జుమీ
శ్రీరామార్చిత పాదపద్మయుగలా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 19 ॥

నీకు న్మాంసము వాంఛయేని కఱవా నీచేత లేడుణ్డఞ్గాం
జోకైనట్టి కుఠారముణ్డ ననల జ్యోతుణ్డ నీరుణ్డఞ్గా
బాకం బొప్ప ఘటిఞ్చి చేతిపునుకన్ భక్షిమ్పకాబోయచేం
జేకొం టేఙ్గిలిమాంసమిట్లు దగునా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 20 ॥

రాజై దుష్కృతిం జేన్దేం జన్దురుణ్డు రారాజై కుబేరుణ్డు దృ
గ్రాజీవమ్బునం గాఞ్చే దుఃఖము కురుక్ష్మాపాలుం డామాటనే
యాజిం గూలే సమస్తబన్ధువులతో నా రాజశబ్ధమ్బు చీ
ఛీ జన్మాన్తరమన్దు నొల్లనుజుమీ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 21 ॥

రాజర్థాతుణ్డైనచో నేచట ధర్మమ్బుణ్డు నేరీతి నా
నాజాతిక్రియ లేర్పడున్ సుఖము మాన్యశ్రేణి కేట్లబ్బు రూ
పాజీవాలికి నేది దిక్కు ధృతినీ భక్తుల్ భవత్పాదనీ
రేజమ్బుల్ భజియిన్తు రేతేఱఞ్గునన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 22 ॥

తరఞ్గల్ పిప్పలపత్రముల్ మేఱఞ్గు టద్దమ్బుల్ మరుద్దీపముల్
కరికర్ణాన్తము లేణ్డమావుల తతుల్ ఖద్యోతకీటప్రభల్
సురవీధీలిఖితాక్షరమ్బు లసువుల్ జ్యోత్స్నాపఃపిణ్డముల్
సిరులన్దేల మదాన్ధులౌదురు జనుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 23 ॥

నిన్నున్నమ్మిన రీతి నమ్మ నొరులన్ నీకన్న నాకేన్నలే
రన్నల్దమ్ముల తల్లిదణ్డ్రులు గురున్దాపత్సహాయున్డు నా
యన్నా! యేన్నడు నన్ను సంసృతివిషాదామ్భోధి దాటిఞ్చి య
చ్ఛిన్నానన్దసుఖాబ్ధిం దేల్చేదో కదే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 24 ॥

నీ పఞ్చం బడియుణ్డగాం గలిగినన్ భిక్షాన్నమే చాలు న్
క్షేపం బబ్బిన రాజకీటముల నేసేవిఙ్గ్పఙ్నోప నా
శాపాశమ్బులం జుట్టి త్రిప్పకుము సంసారార్ధమై బణ్టుగాం
జేపట్టం దయ గల్గేనేని మదిలో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 25 ॥

నీ పేరున్ భవదఙ్ఘ్రితీర్ధము భవన్నిష్ఠ్యూత తామ్బూలమున్
నీ పల్లేమ్బు ప్రసాదముం గోనికదా నే బిడ్డనైనాణ్డ న
న్నీపాటిం గరుణిమ్పు మోమ్పు నిఙ్క నీనేవ్వారికిం బిడ్డగాం
జేపట్టం దగుం బట్టి మానం దగదో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 26 ॥

అమ్మా యయ్య యటఞ్చు నేవ్వరిని నేనన్నన్నివా! నిన్ను నే
సుమ్మీ! నీ మదిం దల్లిదణ్డ్రులనటఞ్చు న్జూడఙ్గామ్బోకు నా
కిమ్మైం దల్లియుం దణ్డ్రియున్ గురుణ్డు నీవే కాక సంసారపుం
జిమ్మఞ్జీకణ్టి గప్పిన న్గడవు నన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 27 ॥

కోడుకుల్ పుట్ట రటఞ్చు నేడ్తు రవివేకుల్ జీవనభ్రాన్తులై
కోడుకుల్ పుట్టరే కౌరవేన్ద్రున కనేకుల్ వారిచే నేగతుల్
వడసేం బుత్రులు లేని యా శుకునకున్ బాటిల్లేనే దుర్గతుల్!
చేడునే మోక్షపదం మపుత్రకునకున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 28 ॥

గ్రహదోషమ్బులు దుర్నిమిత్తములు నీకల్యాణనామమ్బు ప్ర
త్యహముం బేర్కోనుత్తమోత్తముల బాధమ్బేట్టగానోపునే?
దహనుం గప్పఙ్గఙ్జాలునే శలభసన్తానమ్బు నీ సేవం జే
సి హతక్లేసులు గారుగాక మనుజుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 29 ॥

అడుగంమోనిక నన్యమార్గరతులమ్బ్రాణావనోత్సాహినై
యడుగమ్బోయిన మోదు నీదు పదపద్మారాధకశ్రేణియు
న్నేడకు న్నినున్ను భజిమ్పుఙ్గాఙ్గనియు నాకేలా పరాపేక్ష కో
రేడి దిక్కేమి భవత్ప్రసాదమే తగున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 30 ॥

మదమాతఙ్గము లన్దలమ్బుల హరుల్ మాణిక్యము ల్పల్లకుల్
ముదితల్ చిత్రదుకూలము ల్పరిమలమ్బు ల్మోక్షమీఙ్గాలునే?
మదిలో వీని నపేక్షసేసి నృపధామద్వారదేశమ్బుం గా
చి దినమ్బుల్ వృధపుత్తురజ్ఞులకటా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 31 ॥

రోసీ రోయదు కామినీజనుల తారుణ్యోరుసౌఖ్యమ్బులన్
పాసీ పాయరు పుత్రమిత్రజన సమ్పద్భ్రాన్తి వాంఛాలతల్
కోసీ కోయదు నామనం బకట నీకుం బ్రీతిగా సత్ క్రియల్
చేసీ చేయదు దీని త్రుల్లణపవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 32 ॥

ఏన్నేల్లున్దు నేమి గన్దు నిజ్కనేనేవ్వారి రక్షిఞ్చేదన్
నిన్నే నిష్ఠ భజిఞ్చేద న్నిరుపమోన్నిద్రప్రమోదమ్బు నా
కేన్నణ్డబ్బేడు న్నత్తకాలమిజ్క నేనిట్లున్న నేమయ్యేడిం?
జిన్నమ్బుచ్చక నన్ను నేలుకోలవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 33 ॥

చావం గాలము చేరువౌ టేఱిఙ్గియుం జాలిమ్పుఙ్గా లేక న
న్నేవైద్యుణ్డు చికిత్సం బ్రోవఙ్గలణ్డో యేమన్దు రక్షిఞ్చునో
ఏ వేల్పుల్ కృపఙ్జూతురో యనుచు నిన్నినైనం జిన్తిమ్పణ్డా
జీవచ్ఛ్రాద్ధముం జేసికోన్న యతియున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 34 ॥

దినముం జిత్తములో సువర్ణముఖరీ తీరప్రదేశామ్రకా
ననమధ్యోపల వేదికాగ్రమున నానన్దమ్బునం బజ్కజా
సననిష్ఠ న్మనుం జూడం గన్నదివో సౌఖ్యమ్బు లక్ష్మీవిలా
సినిమాయానటనల్ సుఖమ్బు లగునే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 35 ॥

ఆలఙ్చు న్మేడం గట్టి దానికి నవత్య శ్రేణిం గల్పిఙ్చి త
ద్ఫాలవ్రాతము నిచ్చిపుచ్చుటను సమ్బన్ధమ్బు గావిఙ్చి యా
మాలర్మమ్బున బాన్ధవం బనేడి ప్రేమం గోన్దఱం ద్రిప్పఙ్గాం
సీలన్సీల యమర్చిన ట్లోసఙ్గితో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 36 ॥

తనువే నిత్యముగా నోనర్చు మదిలేదా చచ్చి జన్మిమ్పకుం
డ నుపాయమ్బు ఘటిమ్బు మాగతుల రేణ్ణ న్నేర్పు లేకున్న లే
దని నాకిప్పుడ చేప్పు చేయఙ్గల కార్యమ్బున్న సంసేవం జే
సి నినుం గాఞ్చేదఙ్గాక కాలముననో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 37 ॥

పదునాల్గేలే మహాయుగమ్బు లోక భూపాలుణ్డు; చేల్లిఞ్చే న
య్యుదయాస్తాచలసన్ధి నాజ్ఞ నోకం డాయుష్మన్తుణ్డై వీరియ
భ్యుదయం బేవ్వరు చేప్పఙ్గా వినరో యల్పుల్మత్తులై యేల చ
చ్చేదరో రాజుల మఞ్చు నక్కటకటా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 38 ॥

రాజన్నన్తనే పోవునా కృపయు ధర్మమ్బాభిజాత్యమ్బు వి
ద్యాజాతక్షమ సత్యభాషణము విద్వన్మిత్రసంరక్షయున్
సౌగన్యమ్బు కృతమ్బేఋఙ్గటయు విశ్వాసమ్బు గాకున్న దు
ర్బీజశ్రేష్ఠులు గాం గతమ్బు గలదే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 39 ॥

మును నీచే నపవర్గరాజ్యపదవీ మూర్ధాభిషేకమ్బు గాం
చిన పుణ్యాత్ములు నేను నోక్కసరివో చిన్తిఞ్చి చూడఙ్గ నే
ట్లనినం గీటఫణీన్ద్రపోతమదవే దణ్డోగ్రహింసావిచా
రిని గాఙ్గాం నిను గానఙ్గాక మదిలో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 40 ॥

పవమానాశనభూషణప్రకరమున్ భద్రేభచర్మమ్బు నా-
టవికత్వమ్బుం ప్రియమ్బులై భుగహశుణ్డాలాతవీచారులన్
భవదుఃఖమ్బులం బాపు టోప్పుం జేలన్దిమ్బాటిఞ్చి కైవల్యమి-
చ్చి వినోదిఞ్చుట కేమి కారణమయా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 41 ॥

అమరస్త్రీల రమిఇ్చనం జేడదు మోహం బిన్తయున్ బ్రహ్మప-
ట్టము సిద్ధిఇ్చిన నాస దీఅదు నిరూఢక్రోధమున్ సర్వలో-
కముల న్నిఏ్జిన మాన దిన్దుం గల సౌఖ్యం బోల్ల నీసేవం జే-
సి మహాపాతకవారిరాశిం గడతున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 42 ॥

చనువారిం గని యేద్చువారు జముణ్డౌ సత్యమ్ముగా వత్తు మే
మనుమానమ్బిఞ్క లేదు నమ్మమని తారావేల నారేవునన్
మునుఙ్గమ్పోవుచు బాస సేయుట సుమీ ముమ్మాటికిం జూడగాం
జేనటు ల్గానరు దీనిభావమిదివో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 43 ॥

భవదుఃఖమ్బులు రాజకీటముల నేబ్రార్థిఇ్చినం బాయునే
భవదఙ్ఘ్రిస్తుతిచేతఙ్గాక విలసద్బాలక్షుధాక్లేశదు
ష్టవిధుల్మానునే చూడ మేఞ్కమేడచణ్టన్దల్లి కారుణ్యదృ
ష్టివిశేషమ్బున నిచ్చి చణ్టమ్బులే నో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 44 ॥

పవి పుష్పమ్బగు నగ్ని మఞ్చగు నకూపారమ్బు భూమీస్థలం
బవు శత్రుం డతిమిత్రుణ్డౌ విషము దివ్యాహారమౌ నేన్నఙ్గా
నవనీమణ్డలిలోపలన్ శివ శివే త్యాభాషణోల్లాసికిన్
శివ నీ నామము సర్వవశ్యకరమౌ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 45 ॥

లేవో కానలం గన్ధమూలఫలముల్ లేవో గుహల్ తోయముల్
లేవో యేఱులం బల్లవాస్తరణముల్ లేవో సదా యాత్మలో
లేవో నీవు విరక్తుల న్మనుప జాలిం బోన్ది భూపాలురన్
సేవల్ సేయఙ్గం బోదు రేలోకో జనుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 46 ॥

ముసు నేం బుట్టిన పుట్టు లేన్ని గలవో మోహమ్బుచే నన్దుఞ్జే
సిన కర్మమ్బుల ప్రోవు లేన్ని గలవో చిన్తిఇ్చినన్ గాన నీ
జననమ్బే యని యున్న వాడ నిదియే చాలిమ్పవే నిన్నుం గో
ల్చిన పుణ్యమ్బునకుం గృపారతుణ్డవై శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 47 ॥

తను వేన్దాక ధరిత్రి నుణ్డు నను నన్దాకన్ మహారోగదీ
పనదుఃఖాదులం బోన్దకుణ్డ ననుకమ్పాదృష్టి వీక్షిఇచ్చి యా
వేనుకన్ నీపదపద్మముల్ దలఇఞ్చుచున్ విశ్వప్రపఞ్చమ్ముం బా
సిన చిత్తమ్మున నుణ్డఞ్జేయఙ్గదవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 48 ॥

మలభూయిష్ట మనోజధామము సుషుమ్నా ద్వారమో యారు కుం
డలియో పాదకరాక్షియుగ్మమ్ములు షట్కఞ్జమ్ములో మోము దా
జలజమ్బో నిటలమ్బు చన్ద్రకలయో సఙ్గమ్ము యోగమ్బో గా
సిలి సేవిన్తురు కాన్తలన్ భువి జనుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 49 ॥

జలకమ్బుల్ రసముల్ ప్రసూనములు వాచాబన్ధముల్ వాద్యము
ల్కలశబ్ధధ్వను లఞ్చితామ్బర మలఙ్కారమ్బు దీప్తు ల్మేఋం
గులు నైవేద్యము మాధురీ మహిమగాం గోల్తున్నినున్ భక్తిరం
జిల దివ్యార్చన గూర్చి నేర్చిన క్రియన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 50 ॥

ఏలీల న్నుతియిమ్పవచ్చు నుపమోత్ప్రేక్షాధ్వనివ్యఙ్గ్యశ
బ్ధాలఙ్కారవిశేషభాషల కలభ్యమ్బైన నీరూపముం
జాలుఞ్జాలుం గవిత్వముల్నిలుచునే సత్యమ్బు వర్ణిఇఞ్చచో
ఛీ! లజ్జిమ్పరుగాక మాదృశకవుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 51 ॥

పాలుం బువ్వయుం బేట్టేదం గుడువరా పాపన్న రా యన్న లే
లేలేమ్మన్న నరణ్టిపణ్డ్లుం గోని తేలేకున్న నేనోల్లనం
టే లాలిమ్పరే తల్లిదణ్డ్రులపు డట్లే తేచ్చి వాత్సల్య ల
క్ష్మీలీలావచనమ్బులం గుడుపరా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 52 ॥

కలలఞ్చున్ శకునమ్బులఞ్చు గ్రహయోగం బఞ్చు సాముద్రికం
బు లటఞ్చుం దేవులఞ్చు దిష్టమనుచున్ భూతమ్బులఞ్చు న్విషా
దులటఞ్చు న్నిమిషార్ధ జీవనములఞ్చుం బ్రీతిం బుట్టిఞ్చి యీ
సిలుగుల్ ప్రాణులకేన్ని చేసితివయా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 53 ॥

తలమీన్దం గుసుమప్రసాద మలికస్థానమ్ముపై భూతియున్
గలసీమమ్మున దణ్డ నాసికతుదన్ గన్ధప్రసారమ్ము లో
పల నైవేద్యముం జేర్చు నే మనుజుం డాభక్తుణ్డు నీకేప్పుడుం
జేలికాడై విహరిఇచ్చు రౌప్యగిరిపై శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 54 ॥

ఆలుం బిడ్డలు మిత్రులున్ హితులు నిష్టర్థమ్ము లీనేర్తురే
వేల న్వారి భజిమ్పం జాలిపడ కావిర్భూత మోదమ్మునం
గాలమ్బేల్ల సుఖమ్ము నీకు నిజ్క భక్తశ్రేణి రక్షిమ్పకే
శ్రీలేవ్వారికిం గూడమ్బేట్టేదవయా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 55 ॥

సులభుల్మూర్ఖు లనుత్తమోత్తముల రాజుల్గల్గియేవేల న
న్నలన్తలబేట్టిన నీ పదాబ్ధములం బాయజ్జాల నేమిచ్చినం
గలధౌతాచల మేలు టమ్బునిధిలోం గాపుణ్డు టబ్జమ్ము పైం
జేలువోప్పున్ సుఖియిమ్పం గాఇచ్చుట సుమీ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 56 ॥

కలధౌతాద్రియు నస్థిమాలికయు గోగన్ధర్వమున్ బున్కయుం
బులితోలు న్భసితమ్ముం బామ్పుతోదవుల్ పోకుణ్డం దోమ్బుట్లకై
తోలి నేవారలతోడం బుట్టక కలాదుల్గల్గే మేలయ్యేనా
సిలువుల్దూరముచేసికోం టేటిజ్గియే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 57 ॥

శ్రుతులభ్యాసముచేసి శాస్త్రగరిమల్ శోధిఇచ్చి తత్త్వమ్ములన్
మతి నూహిఇచ్చి శరీర మస్థిరము బ్రహ్మమ్బేన్న సత్యమ్ము గాం
చితి మఇచ్చున్ సభలన్ వృధావచనము ల్చేప్పజ్గనే కాని ని
ర్జితచిత్తస్థిర సౌఖ్యముల్ దేలియరో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 58 ॥

గతి నీవఇచ్చు భజిఇచ్చువార లపవర్గం బోన్దగానేల సం
తతముం గూటికినై చరిమ్ప వినలేదా 'యాయు రన్నం ప్రయ
చ్ఛతి' యఇచ్చున్మేఱవేట్టగా శ్రుతులు సంసారాన్ధకారాభి దూ
షితదుర్మార్గుల్ గానం గానమ్బడవో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 59 ॥

రతిరా జద్ధతి మీఱ నొక్కపరి గోరాజాశ్వుని న్నెత్తం బో
నతం డాదర్పకు వేగ నొత్త గవయం బామ్పోతునుం దాఙ్కి యు
గ్రతం బోరాడఙ్గనున్న యున్నడిమి లేఙ్గల్వోలే శోకానల
స్థితిపాలై మొఱపెట్టునన్ మనుపవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 60 ॥

అన్తా సంశయమే శరీరఘటనమ్బన్తా విచారమ్బే లో
నన్తా దుఃఖపరమ్పరానివితమే మేనన్తా భయభ్రాన్తమే
యన్తానన్తశరీరశోషణమే దుర్వ్యాపారమే దేహికిన్
జిన్తన్ నిన్నుం దలఞ్చి పొన్దరు నరుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 61 ॥

సన్తోషిఞ్చితినిం జాలుఞ్జాలు రతిరాజద్వారసౌఖ్యమ్బులన్
శాన్తిన్ బొన్దితిం జాలుఞ్జాలు బహురాజద్వారసౌఖ్యమ్బులన్
శాన్తిం బొన్దెదం జూపు బ్రహ్మపదరాజద్వారసౌఖ్యమ్బు ని
శ్చిన్తన్ శాన్తుణ్డ నౌదు నీ కరుణచే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 62 ॥

స్తోత్రం బన్యులం జేయనొల్లని వ్రతస్థుల్వోలే వేసమ్బుతోం
బుత్రీ పుత్ర కలత్ర రక్షణ కలాబుద్ధిన్ నృపాలా(అ)ధమన్
బాత్రం బఞ్చు భజిమ్పమ్పోదు రితియున్ భావ్యమ్బే యివ్వారిచా
రిత్రం బేన్నణ్డు మేచ్చ నేఞ్చ మదిలో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 63 ॥

అకలఙ్కస్థితి నిల్పి నాడ మను ఘణ్టా(ఆ)రావమున్ బిన్దుదీ
పకలాశ్రేణి వివేకసాధనములోప్పన్ బూని యానన్దతా
రకదుర్గాటవిలో మనోమృగముగర్వస్ఫూర్తి వారిఞ్చువా
రికిఙ్గా వీడు భవోగ్రబన్ధలతికల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 64 ॥

ఒకయర్ధమ్బు నిన్ను నే నడుగఙ్గా నూహిఞ్చి నేట్లైనం బో
మ్ము కవిత్వమ్బులు నాకుం జేన్దనివి యేమో యణ్టివా నాదుజి
హ్వాకు నైసర్గిక కృత్య మిన్తియ సుమీ ప్రార్థిఞ్చుటే కాదు కో
రికల న్నిన్నునుగాన నాకు వశమా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 65 ॥

శుకముల్ కింశుకపుష్పముల్ గని ఫలస్తోమం బటఃఇచ్చున్నము
త్సుకతం దేరఙ్గం బోవు నచ్చట మహా దుఃఖమ్ము సిద్ధిఇచ్చుం; గ
ర్మకలాభాషలకేల్లం బ్రాపులగు శాస్త్రమ్ము ల్విలోకిఇచ్చువా
రికి నిత్యత్వమనీష దూరమగుఙ్ఞూ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 66 ॥

ఓకరిం జమ్పి పదస్థులై బ్రతుకం దామోక్కోక్క రూహిస్తురే
లోకో తామేన్నణ్డుం జావరో తమకుం బోవో సమ్పదల్ పుత్రమి
త్రకలత్రాదులతోడ నిత్య సుఖమన్దం గన్దురో యున్నవా
రికి లేదో మృతి యేన్నణ్డుం గటకట శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 67 ॥

నీ కారుణ్యముం గల్గినట్టి నరుం డేనీచాలయమ్ముల జోరం
డేకార్పణ్యపు మాటలాడ నరుగం డేవ్వారితో వేషముల్
గైకోడే మతముల్ భజిమ్పం డిలనేకష్టప్రకారమ్ములన్
జీకాకై చేడిపోన్డు జీవనదశన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 68 ॥

జ్ఞాతుల్ ద్రోహమ్ము వాణ్డ్రు సేయుకపటేర్యాది క్రియాదోషముల్
మాతణ్ద్రాన సహిమ్పరాదు ప్రతికర్మమ్బిఇచ్చకే జేయగాం
బోతే దోసము గాన మాని యతినై పోఙ్గోరినన్ సర్వదా
చేతఃక్రోధము మాన దేట్లు నడుతున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 69 ॥

చదువుల్ నేర్చిన పణ్డితాధములు స్వేచ్ఛాభాషణక్రీడలన్
వదరన్ సంశయభీకరాటవులం ద్రోవల్దప్పి వర్తిమ్పఙ్గా
మదనక్రోధకిరాతులన్దుం గని భీమప్రౌఢిచేం దాఙ్కినం
జేదరుం జిత్తము చిత్తగిమ్పఙ్గదవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 70 ॥

రోసిం దేణ్టిది రోన్త దేట్టిది మనో రోగస్థుణ్డై దేహి తాం
బూసిన్దేణ్టిది పూన్త లేణ్టివి మదా(అ)పూతమ్ము లీ దేహముల్
మూసిన్దేణ్టిది మూన్తలేణ్టివి సదామూఢత్వమే కాని తాం
జేసిన్దేణ్టిది చేన్తలేణ్టివి వృధా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 71 ॥

శ్రీ శైలేశు భజిన్తునో యభవుఙ్గాఞ్చీ నాధు సేవిన్తునో
కాశీవల్లభుం గోల్వమ్బోదునో మహా కాలేశుం బూజిన్తునో
నాశీలం బణువైన మేరు వనుచున్ రక్షిమ్పవే నీ కృపా
శ్రీ శృఙ్గారవిలాసహాసములచే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 72 ॥

అయవారై చరియిమ్పవచ్చుం దన పాదాం(అ)భోజతీర్ధమ్బులన్
దయతోం గోమ్మనవచ్చు సేవకుని యర్ధప్రాణదేహాదుల
న్నియు నా సొమ్మనవచ్చుఙ్గాని సిరులన్నిన్దిఞ్చి నిన్నాత్మని
ష్ఠ్రియతం గానఙ్గరాదు పణ్డితులకున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 73 ॥

మాయా(అ) జాణ్డకరణ్డకోటిం బోడిగామర్ధిఞ్చిరో విక్రమా(అ)
జేయుం గాయజుం జమ్పిరో కపటలక్ష్మీ మోహముం బాసిరో
యాయుర్దయభుజఙ్గమృత్యువు ననాయాసమ్బునన్ గేల్చిరో
శ్రేయోదాయక్ లౌదు రేట్టు లితరుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 74 ॥

చవిగాం జూడ వినఙ్గ మూర్ఖేనం దనూసఙ్ఘర్షణాస్వాదమోం
ద వినిర్మిఞ్చేద వేల జన్తువుల నేతత్క్రీడలే పాతక
వ్యవహారమ్బులు సేయునేమిటికి మాయావిద్యచే బ్రోద్దుపు
చ్చి వినోదిమ్పఙ్గ దీన నేమి ఫలమో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 75 ॥

వేనుక్ం జేసిన ఘోరదుర్దశలు భావిమ్పఙ్గ రోన్తయ్యేడున్
వేనుకన్ మున్దట వచ్చు దుర్మరణముల్ వీక్షిమ్ప భీతయ్యేడున్
నను నేఞ్జూడగ నావిధుల్దలఞ్చియున్ నాకే భయం బయ్యేడుం
జేనకుఞ్జోక్కటియాయేం గాలమునకున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 76 ॥

పరిశీలిఞ్చితి మన్త్రతన్త్రములు చేప్ప న్విణ్టి సాఙ్ఖ్యాదియో
గ రహస్యమ్బులు వేద శాస్త్రములు వక్కాణిఞ్చితిన్ శఙ్కవో
దరయం గుమ్మడికాయలోని యవగిఞ్జన్తైన నమ్మిచ్ఛి సు
స్థిరవిజ్ఞానము త్రోవం జేప్పఙ్గదవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 77 ॥

మొదలం జేసినవారి ధర్మములు నిర్మూలమ్ముగాం జేసి దు
ర్మదులై యిప్పుడు వారే ధర్మము లొనర్పం దమ్ము దైవమ్ము న
వ్వడే రానున్న దురాత్ములేల్ల దమత్రోవం బోవరే ఏల చే
సేదరో మీన్దు దలఞ్చిచూడ కథముల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 78 ॥

కాసన్తైన సుఖం బొనర్చునో మనఃకామమ్ము లీడేర్చునో
వీసమ్మైనను వేణ్టవచ్చునో జగద్విఖ్యాతిం గావిఞ్చునో
దోసమ్ము ల్పేడం బోపునో వలసినన్దోడ్తో మిముం జూపునో
ఛీ! సంసారదురాశ యేలుదుపవో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 79 ॥

ఒకపూణ్టిఞ్చుక కూడ తక్కువగునే నోర్వఙ్గలేం డేణ్డకో
పక నీడన్వేదకుం జలిం జడిచి కుమ్పట్లేత్తుకోఞ్జూచు వా
నకు నిణ్డిణ్డ్లును దూఱు నీతనువు దీనన్వచ్చు సౌఖ్యమ్ము రో
సి కడాసిమ్పరుగాక మర్త్యులకట శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 80 ॥

కేదారాదిసమస్తతీర్థములు కోర్మిఞ్జూడం బోనేణ్టికిన్
గాడా ముఙ్గిలి వారణాసి! కడుపే కైలాసశైలమ్ము మీ
పాదధ్యానము సమ్భవిఞ్చునపుడే భావిమ్ప నఙ్జ్ఞానల
క్ష్మీదారిద్ర్యులు గారే లోకు లకటా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 81 ॥

తమకోం బోప్పం బరాఙ్గనాజనపర ద్రవ్యమ్ములన్ మ్రుచ్చిలం
గ మహోద్యేగము సేయనేమ్మనముదోఙ్గం బట్టి వైరాగ్యపా
శములం జుట్టి బిగిమఞ్చి నీదుచరణ స్తమ్భఞ్జునం గట్టివై
చి ముదం బేప్పుడుం గల్గఙ్జేయ గడవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 82 ॥

వేధం దిట్టగరాదుగాని భువిలో విద్వాంసులఞ్జేయ నే
లా ధీచాతురిం జేసెం జేసిన గులామాపాటనే పోక క్షు
ద్బాధాదుల్ గలిగిమ్పనేల యది కృత్యమ్మైన దుర్మార్గులం
జీ! ధాత్రీశులం జేయనేణ్టి కకటా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 83 ॥

పుడమి న్నిన్నొక బిల్వపత్రముననేం బూజిఞ్చి పుణ్యమ్బునుం
బడయన్నేరక పేక్కుదైవములకుం బప్పుల్ ప్రసాదమ్బులం
గుడుముల్ దోసేలు సారేసత్తులడుకుల్ గుగ్గిల్లునుం బేట్టుచుం
జేడి యేన్దుం గోఱగాకపోదు రకటా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 84 ॥

విత్తజ్ఞానము పాదు చిత్తము భవావేశమ్బు రక్షామ్బువుల్
మత్తత్వమ్బు తదఙ్కురమ్ ఐనృతముల్ మాఱాకు లత్యన్తదు
ద్వృత్తుల్ పువ్వులుం బణ్డ్లు మన్మధముఖా విర్భూతదోషమ్బులుం
జిత్తాధ్యున్నతనిమ్బభూజమునకున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 85 ॥

నీపైం గావ్యము చేప్పుచున్న యతణ్డునీ్నపద్యముల్ వ్రాసియి
మ్మా పాఠంమోనరిన్తునన్న యతణ్డున్ మఞ్జుప్రబన్ధమ్బు ని
ష్టాపూర్తిం బఠియిఇచ్చుచున్న యతణ్డున్ సద్బాన్ధవుల్ గాక చీ
చీ! పృష్ఠాగతబాన్ధవమ్బు నిజమా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 86 ॥

సమ్పద్గర్వముం బాఱన్ద్రోలి రిపులన్ జఙ్కిఇచ్చి యాకాఙ్క్షలన్
దమ్పుల్వేట్టి కలఙ్కము ల్నఱకి బన్ధక్లేశదోషమ్బులం
జిమ్ముల్సేసి వయోవిలాసములు సఙ్క్షేపిఇచ్చి భూతమ్బులం
జేమ్పల్వేయక నిన్నుం గాననగునా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 87 ॥

రాజశ్రేణికి దాసులై సిరులం గోరం జేరఙ్గా సౌఖ్యమో
యీ జన్మమ్బు తరిమ్పఙ్జేయగల మిమ్మే ప్రొద్దు సేవిఇచ్చు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో తేలియలేరౌ మానవు ల్పాపరా
జీజాతాతిమదాన్ధబుద్ధు లగుచున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 88 ॥

నిన్నుం జూడరో మోన్నుం జూడరో జనుల్ నిత్యమ్బు జావఙ్గ నా
పన్ను ల్గన్ననిధాన మయ్యేడి ధనభ్రాన్తిన్ విసర్జిమ్పలే
కున్నా రేన్నణ్డు నిన్ను గణ్డు రిక మర్త్యుల్ గోల్వరేమో నినున్
విన్నుం బోవక యన్యదైవరతులన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 89 ॥

నన్నే యేనుఙ్గుతోలుదుప్పటము బువ్వాకాలకూతమ్ము చే
గిన్నే బ్రహ్మకపాల ముగ్రమగు భోగే కణ్ఠహారమ్ము మేల్
నిన్నీలాగున నుణ్టయుం దేలిసియున్ నీపాదపద్మమ్ము చే
ర్చేన్ నారయణుం డేట్లు మానసముం దా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 90 ॥

ద్వారద్వారములన్దుం జఙ్చుకిజనవ్రాతమ్ము దణ్డంములన్
దోరణ్ఘులి బగ్గనం బోడుచుచున్ దుర్భాషలాడ న్మఱిన్
వారిం బ్రార్ధనచేసి రాజులకు సేవల్సేయఙ్గామ్ప్రొరుల
క్ష్మీరాజ్యమ్మును గోరి నీమరిజనుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 91 ॥

ఊరూరం జనులేల్ల బిక్ష మిదరోయున్దం గుహల్గల్గవో
చీరానీకము వీధులం దోరుకరో శీతామృతస్వచ్ఛవాః
పూరం బేరులం బాఱదో తపసులమ్ప్రొవఙ్గ నీవోపవో
చేరం బోవుదురేల రాగుల జనుల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 92 ॥

దయ జూడుణ్డని గోన్దఱాడుదురు నిత్యమ్మున్ నినుం గోల్చుచున్
నియమం బేన్తో ఫలమ్ము నన్తియేకదా నీవీయ పిణ్డేన్తో అం
తియకా నిప్పటియుం దలమ్పనను బుద్ధిం జూడ; నేలబ్బుని
ష్క్రియతన్ నిన్ను భజిమ్ప కిష్టసుఖముల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 93 ॥

ఆరావం బుదయిఞ్చేం దారకముగ నాత్మాభ్రవీధిన్మహా(అ)
కారోకారమకారయుక్తమగు నోఙ్కారాభిధానమ్ము చే
న్నారున్ విశ్వ మనఙ్గం దన్మహిమచే నానాదబిన్దుల్ సుఖ
శ్రీ రఞ్జిల్లం గడఙ్గు నీవదే సుమీ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 94 ॥

నీభక్తు ల్మదివేల భఙ్గుల నినున్సేవిమ్పుచున్ వేడఙ్గా
లోభమ్బేటికి వారి కోర్కులు కృపలుత్వమ్మునం దీర్మరా
దా భవ్యమ్ముం దలఞ్చి చూడు పరమార్థం బిచ్చి పొమ్మన్న నీ
శ్రీ భాణ్డరములోం గోఱన్తపడునా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 95 ॥

మొదలన్భక్తులకిచ్చినాణ్డవుగదా మోక్షమ్ము నేం డేమయా
'ముదియజ్ఞా ముదియజ్ఞం బుట్టు ఘనమౌ మోహమ్ము లోభమ్ము' న
న్నది సత్యమ్ము కృపం దలమ్ప నోకవుణ్యాత్ముణ్డు నిన్నాత్మ గో
ల్చి దినమ్మున్ మొఱవేట్టజ్ఞాం గటగటా! శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 96 ॥

కాలద్వారకవాటబన్ధనము దుష్కాలప్రమాణక్రియా
లోలాజాలకచిత్రగుప్తముఖవల్మీకోగ్రజిహ్వాద్భుత
వ్యాలవ్యాలవిరోధి మృత్యుముఖదంష్ట్రా(అ)హార్య వజ్రమ్ము ది
క్చేలాలఙ్కృత! నీదునామ మరయన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 97 ॥

పదివేలలైనను లోకకణ్టకులచేం బ్రాప్రిఇచ్చు సౌఖ్యమ్ము నా
మదికిం బథ్యము గాదు సర్వమునకున్ మధ్యస్థుణ్డై సత్యదా
నదయాదుల్ గల రాజు నాకోసఙ్గు మేనవ్వాని నీ యట్లచూ
చి దినమ్మున్ ముదమొన్దుదున్ గడపటన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 98 ॥

తాతల్ తల్లియుం దణ్డ్రియున్ మఱియుం బేద్దల్ చావగాం జూడరో
భీతిం బోన్దజనేల చావునకుజ్ఞాం బేణ్డ్లాముబిడ్డల్ హిత
వ్రాతమ్మున్ బలవిమ్ప జన్తువులకున్ వాలాయమైయుణ్డజ్ఞాం
జేతోవీధి నరుణ్డు నిన్గోలువణ్డో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 99 ॥

జాతుల్ సేప్పుట సేవసేయుట మృషల్ సన్ధిఇచ్చు టన్యాయవి
ఖ్యాతిం బోన్దుట కోణ్డేకాణ్డవుట హింసారమ్భకుణ్డౌట మి
ధ్యాతాత్పర్యములాడుటన్నియుం బరద్రవ్యమ్మునాశిఞ్చి యీ
శ్రీ తా నేన్నియుగమ్ము లుణ్డజలదో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 100 ॥

చేడుగుల్ కోన్దఱు కూడి చేయజమ్పనుల్ చీకట్లు దూఱజ్ఞం మా
ల్పడితిం గాన గ్రహిమ్పరాని నిను నోల్లజ్ఞాలం బోమ్మఇచ్చు నిల్
వేలన్ద్రోచినం జూరుపట్టుకోని నే వ్రేలాడుదుం గోర్కిం గో
రేడి యర్థమ్ములు నాకు నేల యిడవో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 101 ॥

భసితోద్ధూలనధూసరాఙ్గులు జటాభారోత్తమాఙ్గుల్ తపో
వ్యసనముల్ సాధితపఞ్చవర్ణరసముల్ వైరాగ్యవన్తుల్ నితాం
తసుఖస్వాన్తులు సత్యభాషణలు నుద్యద్రత్నరుద్రాక్షరా
జిసమేతుల్ తుదనేవ్వరైన గొలుతున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 102 ॥

జలజశ్రీ గల మఞ్చినీల్లు గలవాచత్రాతిలో బాపురే!
వేలివాడ న్మఱి బామ్పునిల్లుగలదావేసాలుగా నక్కటా!
నలి నా రేణ్డు గుణమ్ము లేఞ్చి మదిలో నన్నేమి రోయఙ్గ నీ
చేలువమ్పైన గుణమ్ము లేఞ్చుకోనవే శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 103 ॥

గడియల్ రేణ్టికో మూణ్టికో గడియకో కాదేని నేణ్డేల్లియో
కడ నేణ్డాదికో యేన్నణ్డో యేఱుం గ మీకాయమ్ము లీభూమిపైం
బడగా నున్నవి ధర్మమార్గమోకటిం బాటిమ్ప రీ మానవుల్
చేడుగుల్ నీపదభక్తియుం దేలియరో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 104 ॥

క్షితిలో దోడ్డతురఙ్గసామజము లేచిత్రమ్ము లాన్దోలికా
తతు లే లేక్క విలాసినీజనసువస్త్రవ్రాత భూషాకలా
పతనూజాదిక మేమిదుర్లభము నీ పాదమ్ము లర్చిఞ్చుచో
జితపఙ్కేరుహపాదపద్మయుగలా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 105 ॥

సలిలమ్ముల్ జుఖుకప్రమాణ మోక పుష్మమ్మున్ భవన్మౌలి ని
శ్చలబక్తిప్రపత్తిచే నరుణ్డు పూజల్ సేయఙ్గా ధన్యుణ్డౌ
నిల గఙ్గాజలచన్ద్రఖణ్డముల దానిన్దుం దుదిం గాఞ్చ నీ
చేలువం బన్తయు నీ మహత్త్వ మిదిగా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 106 ॥

తమనేత్రద్యుతిం దామే చూడ సుఖమైతాదాత్మ్యమున్ గూర్పఙ్గా
విమలమ్ముల్ కమలాభముల్ జితలసద్విద్యుల్లతాలాస్యముల్
సుమనోబాణజయప్రదమ్ములనుచున్ జూచున్ జనమ్మానిహా
రిమృగాక్షీనివహమ్ముకన్నుగవలన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 107 ॥

పటవద్రజ్జుభుజఙ్గవద్రజతవి భ్రాన్తిస్ఫురచ్ఛుక్తివ
ద్ఘటవచ్చన్ద్రశిలాజపాకుసుమరు క్స్రాఙ్గత్యవత్తఇచ్చవా
కృటిమల్ నేర్తురు చిత్సుఖం బనుభవిమ్పన్ లేక దుర్మేధనుల్
చిటుకన్నం దలపోయఙ్జూతు రధముల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 108 ॥

నిను నిన్దిఙ్చిన దక్షుపైం దేగవో వాణీనాధు శాసిమ్పవో
చనునా నీ పాదపద్మ సేవకులం దుచ్ఛం బాడు దుర్మార్గులం
బేనుపన్ నీకును నీదుభక్తతతికిన్ భేదమ్ము గానఙ్గ వ
చ్చేనో లేకుణ్డిన నూఱకుణ్డగలవా శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 109 ॥

కరిదైత్యున్ బొరిగోన్న శూలము క(రా)రగ్ర(స్థ)స్తమ్ము గాదో రతీ
శ్వరునిన్ గాల్చిన ఫాలలోచనశిఖా వర్గమ్ము చల్లాఱేనో
పరనిన్దాపరులన్ వధిమ్ప విదియున్ భాష్యమ్బే వారేమి చే
సిరి నీకున్ బరమోపకార మరయన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 110 ॥

దురమున్ దుర్గము రాయబారము మఱిన్ దోఙ్గర్మమున్ వైద్యమున్
నరనాధాశ్రయ మోడబేరమును బేన్మన్త్రమ్ము సిద్ధిఙ్చినన్
అరయన్ దోడ్డఫలమ్ము గల్గునదిగా కాకార్యమే తప్పినన్
సిరియుం బోవును బ్రాణహానియు నగున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 111 ॥

తనయుం గాఙ్చి ధనమ్ము నిఙ్చి దివిజస్థానమ్ము గట్టిఙ్చి వి
ప్రున కుద్వాహము జేసి సత్కృతికిం బాత్రుణ్డై తటాకమ్ము నే
ర్పునం ద్రవ్విఙ్చి వనమ్ము వేట్టి మననీ పోలేడు నీసేవం జే
సిన పుణ్యాత్ముణ్డు పోవు లోకమునకున్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 112 ॥

క్షితినాధోత్తమ! సత్కవీశ్వరుణ్డ్ వచ్చేన్ మిమ్ములం జూడఙ్గా
నతణ్డే మేటి కవిత్వవైఖరిని సద్యఃకావ్యనిర్మాత తత్
ప్రతిభ ల్మాఇఙ్చిని తిట్టుపద్యములు చేప్పుం దాతణ్డైనన్ మముం
గ్రితమే చూచేను బోమ్మటఇఙ్చు రధముల్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 113 ॥

నీకుం గాని కవిత్వ మేవ్వరికి నేనీనఇ్చు మీదేత్తితిన్
జేకోట్టిన్ బిరుదమ్ము కఙ్కణము ముఞ్జేం గట్టితిం బట్టితిన్
లోకుల్ మేచ్చ వ్రతమ్ము నాతనువు కీలుల్ నేర్పులుం గావు ఛీ
ఛీ కాలమ్ములరీతి దప్పేడు జుమీ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 114 ॥

నిచ్చల్ నిన్ను భజిఇ్చి చిన్మయమహా నిర్వాణపీఠమ్ము పై
రచ్చల్సేయక యార్జవమ్ము కుజన వ్రాతమ్ముచేం గ్రాఙ్గి భూ
భృచ్చణ్డాలురం గోల్చి వారు దనుం గోపింమన్ బుధుం డార్తుణ్డై
చిచ్చారం జము రేల్లం జల్లుకోనునో శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 115 ॥

దన్తమ్ము ల్పడనప్పుడే తనువునన్దారూఢి యున్నప్పుడే
కాన్తాసఙ్ఘము రోయనప్పుడే జరక్రాన్తమ్ము గానప్పుడే
వితల్మేన జరిఙ్చనప్పుడే కురుల్వేల్లేల్ల గానప్పుడే
చిన్తిమ్పన్వలే నీపదామ్బుజములన్ శ్రీ కాలహస్తీశ్వరా! ॥ 116 ॥

Text Source vignanam.org
PDF file is generated [ October 11, 2015 ] at Stotram Website